విద్యార్థులు పోటీ పడి చదవాలి

- పరీక్ష పే చర్చలో ప్రధాని నరేంద్రమోదీ

వీసీలో మాట్లాడుతున్న ప్రధాని నరేంద్రమోదీ

పాలమూరు, జనవరి 29 : విద్యార్థులు పోటీ పడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రధాని నరేంద్రమోదీ విద్యార్థులకు సూచించారు. సోమవారం దేశవ్యాప్తంగా పరీక్ష పే చర్చ–2024 కార్యక్రమంలో ప్రధాని మాట్లాడగా జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ విద్యార్థులు ఇతరులతో పోల్చుకోకుండా తమతో తాము పోటీ పడాలని సూచించారు. నిజజీవితంలో అనేక సవాళ్లు ఉంటాయని వాటిని ఎదుర్కోవాలంటే నేటి నుంచే పోటీకి అలవాటు పడాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఒత్తిడిని జయించి మనస్సును ఉల్లాసంగా ఉంచుకొని పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వెల్కిచర్లలో పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, జనవరి 29 : మండలంలోని వెల్కిచర్ల గ్రామానికి చెందిన సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ రాంచంద్రమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచులు సత్తూ ర్ నారాయణగౌడ్, నాగన్న, బీఆర్‌ఎస్ నా యకులు సత్యనారాయణ, నర్సింహాగౌడ్, బాలస్వామి, గౌస్, జక్కిరెడ్డి పాల్గొన్నారు.

సర్పంచుల పదవీకాలం పొడిగించాలి

నారాయణపేట, జనవరి 29 : ఈనెల 31వ తేదీన ముగియనున్న సర్పంచుల పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించాలని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి సోమవారం ప్రకటనలో కోరారు. ప్రస్తుత సర్పంచుల పదవీ కాలంలో గ్రామాలు అనేక రకాలుగా అభివృద్ధి చెందాయని అందుకు నిదర్శనమే ప్రతి గ్రామంలో దర్శనమిస్తున్న పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, మిషన్ భగీరథ తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిదర్శనమన్నారు. 1,2,3 విడుతల దాదాపు ఏడాదిన్నర కరోనా కాలంలో సర్పంచులు తమ పదవీ కాలాన్ని ఎంతో కోల్పోయారని, తద్వారా ప్రజలకు ఎంతో సేవలు అందించాలని ఉన్నా పూర్తి స్థాయి సేవలు అందించలేకపోయారని తెలిపారు. అంతేకాకుండా సర్పంచులు చేపట్టిన అనేక పనులకు బిల్లులు కూడా రావలసి ఉందన్నారు. ప్రత్యేక అధికారులకు బదులుగా సర్పంచుల పదవీ కాలాన్ని పొడిగించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని పదే పదే చెప్పుకునే కాంగ్రెస్.. ప్రత్యేకాధికారులకు కాకుండా సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలని సూచించారు.

మానవ జీవితంలో డిజిటల్ మార్కెటింగ్ అంతర్భాగం

- పీయూ రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు

పాలమూరు, జనవరి 29 : పెరుగుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో డిజిటల్ మార్కెటింగ్ మానవ జీవితంలో అంతర్భాగం అయ్యిందని పీయూ రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు అన్నారు. సోమవారం పీయూ ఆడిటోరియంలో బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్ అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ సదస్సు రిజిస్ట్రార్ ప్రారంభించి మాట్లాడారు. కీనోట్ స్పీకర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ చేతన్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఇంటర్నెట్ మన జీవితాలను మెరుగు పర్చిందన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ షాపింగ్, టికెట్ బుకింగ్, రీచార్జ్, బిల్ పేమెంట్ వంటి మొదలగునవి ఇంటర్నెట్ ద్వారా చెల్లిస్తున్నామన్నారు.

ఈ సదస్సుకు 160మంది స్పాట్ రిజిస్ట్రేషన్స్, 106మంది ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చైర్మన్ డాక్టర్ చంద్రకిరణ్ తెలిపారు. కార్యక్రమం లో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, కోచైర్మన్ కృష్ణయ్య, పరీక్షల నియంత్రణ అధికారి రాజ్‌కుమార్, ఎంబీఏ విభాగాధిపతి నాగసుధ, కోఆర్డినేటర్ జాదవ్ ఉన్నారు.

పేట మార్కెట్‌లో జోరుగా క్రయవిక్రయాలు

నారాయణపేట, జనవరి 29 : నారాయణపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం ధాన్యం క్రయవిక్రయాలు జోరుగా కొనసాగాయి. 1,712 క్వింటాళ్ల వేరుశనగ విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.6,751, కనిష్ఠంగా రూ.4,206 ధర లభించింది. 9 క్వింటాళ్ల అలసందలు విక్రయానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ. 7,206, కనిష్ఠంగా రూ.5,529 ధర వచ్చింది. 271 క్వింటాళ్ల ఎర్ర కందులు విక్రయానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ. 10, 759, కనిష్ఠంగా రూ. 8,709 ధర 6 క్వింటాళ్ల పెసళ్లు విక్రయానికి రాగా క్వింటా రూ.5,506 ధర పలికింది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Khaja Mujeebuddin S/o Khaja Muneeroddin, aged 42 years, Occ: Business R/o H.No.1-2-29, Boyapally gate street, , Mahabubnagar, **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house No.1-2-13/2, extent 111.44 Sq.Yards along with open place, RCC roof plinth area 665 Sq.fts., situated within the limits of Boyapally gate, Chrisitan Colony, Mahabubnagar **Bounded by: East:** H.No.1-2-21/B common wall of Khairunbi, **West:** 8 ft lane, **North:** H.No.1-2-13/1 common wall of Mohammed Akthar, **South:** H.No. 1-2-13/3 of Abeda Begum.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

మహ్మదాబాద్, జనవరి 29 : అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా దోమ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన దొడ్ల నర్సింహులు (46) 20 ఏండ్ల కిందట మహబూబ్‌నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం మొకర్లబాద్ గ్రామానికి చెందిన పద్మమ్మను వివాహం చేసుకున్నాడు. బతుకు దెరువు నిమిత్తం భార్యాభర్తలు ఇద్దరు ముంబై వెళ్లి కూలి పని చేసుకుని జీవనం కొనసాగిస్తుండేవారు. సంక్రాంతి పండుగకు వచ్చిన వారు రోజూ గొడవపడుతుండడం తో పద్మమ్మ తల్లి హన్మమ్మ, తమ్ముడు శ్రీను మల్లెపల్లికి వెళ్లి నర్సింహులును బెదిరించారు. ఈ విషయంపై 27 వ తేదీన భార్యాభర్తలు ఇద్దరు మొకర్లాబాద్‌లో భార్య కుటుంబ సభ్యులతో మాట్లాడుదామని వచ్చారు. అదేరోజు సాయంత్రం నర్సింహులు ఉరేసుకొన్నాడు. వెంటనే ఆయన్ను మహబూబ్‌నగర్ దవాఖానకు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తన అన్న మృతిపై తమకు అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★ అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989.
NT-MBNR

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-AII

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కన్మనూర్‌లో ఆయుర్వేద వైద్యశాల

- ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

ఆయుర్వేద వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎంపీ, జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు

మరికల్, జనవరి 29 : రాష్ట్రంలోనే అన్ని వసతులు కలిగిన ఆయుర్వేద వైద్యశాలను సోమవారం మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామంలో మహబూబ్‌నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆయుర్వేద వైద్యశాలలో పక్షపాతం, అర్షమొలలు, మధుమేహం, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, కీళ్ల నొప్పులు తదితర వాటికి ఆయుర్వేద చికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేరళ తరహాలో నూనెతో మసాజ్ చేసి స్టీంతో చికిత్సలు చేసి వ్యాధులను నయం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో కన్మనూర్ సర్పంచ్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాజు, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, డాక్టర్ వసంత్‌రావు, డాక్టర్లు పరమేశ్వర్ నాయక్, హేమలత, రఘుకుమార్, మహేందర్, వెంకటాపూర్ సర్పంచ్ కళావతమ్మ, ధన్వాడ సింగిల్‌విండో చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ సునీత, నాయకులు వీరన్న, విజయ్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి, వీనితమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మరికల్ మండలం వెంకటాపూర్‌లో సోమవారం రాత్రి పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి జీపీ భవనానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం చేపట్టాలి

మక్తల్, జనవరి 29 : జిల్లాలోని నారాయణపేట, కొండంగల్ నియోజకవర్గాలకు సాగునీరు అందించే పేట, కొండంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని పౌరసరాపరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి జిల్లా ఎమ్మెల్యేలు వినతిపత్రాన్ని అందించారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పర్ణికారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి చర్చించారు. 2014 మే 23న అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పేట ,కొండంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జీవో జారీ చేసింది. ఈ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టితే కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందని తెలిపారు.

బాధితులకు పరిహారం అందించాలి

మక్తల్ నియోజకవర్గంలో రాజీవ్‌భీమా ఎత్తిపోతల పథకం కింద సంగంబండ, భూత్పూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల కింద ముంపు బాధితులకు పరిహారం చెల్లించాలని మక్తల్ ఎమ్మెల్యే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఫిర్యాదులపై నిర్లక్ష్యం తగదు

- కలెక్టర్ రవినాయక్

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ జి. రవి నాయక్

మహబూబ్‌నగర్, జనవరి 29 : ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదని కలెక్టర్ జీ రవినాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను వారికి వివరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

జంతువులకు హాని కలిగించొద్దు

మహబూబ్‌నగర్, జనవరి 29 : జంతువులకు ఎలాంటి హాని కల్గించకూడదని కలెక్టర్ రవినాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో సంబంధింత శాఖ అధికారులతో కలిసి జంతు సంరక్షణలో భాగంగా ప్రభుత్వం వన్యప్రాణి సంరక్షణ చట్టంపై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంతువులపై ప్రతిఒక్కరూ భూత దయ కల్గి ఉండాలని, వాటికి ఎలాంటి హాని చేయకూడదన్నారు. జంతు సంరక్షణలో భాగంగా కేంద్రం జాతీయ జంతు కల్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా)ను సైతం స్థాపించిందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక జంతు సంరక్షణ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు వీధుల్లో తి రిగే జంతువులపై కారుణ్యాతతో వ్యవహరించాలని, వాటికి ఆహారం, తాగునీరు అందించాలన్నారు. పక్షులు నివసించే చెట్లను నరకరాదని, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీ కాలు వేయించాలన్నారు. ఎక్కడైనా వన్యప్రాణులు కనబడితే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు డీఆర్‌డీవో యాదయ్య, డీఆర్‌వో రవికుమార్, జెడ్పీ సీఈవో జ్యోతితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ శ్రీహర్ష

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జనవరి 29 : ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 6 ఫిర్యాదులు వచ్చాయి. డీసీఆర్‌బీ డీఎస్పీ వెంకటేశ్వరరావు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

పోలీసు సిబ్బంది సంక్షేమానికి కృషి

- ఎస్పీ హర్షవర్ధన్

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 29 : పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో కేర్ ఆసుపత్రి సహకారంతో పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం పోలీసుశాఖలో ఎక్కువ సమయం ఒత్తిడితో కూడిన పని వేళల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయని, ముఖ్యంగా బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, క్యాన్సర్ తదితర వ్యాధులు వస్తున్నాయని, అందువల్ల సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎస్పీ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, కేర్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

రికార్డులను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

బాలానగర్, జనవరి 29 : గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సోమవారం మండలంలోని కేతిరెడ్డిపల్లి, గౌతాపూర్ గ్రామ పంచాయతీలో డీఆర్డీఏ పీడీ యాదయ్యతో కలిసి అదనపు కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టిన పల్లె ప్రగతి పనులు, జీపీ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో కృష్ణారావు, ఏపీవో రాజశేఖర్, సర్పంచులు రమేశ్, రాంరెడ్డితోపాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

వార్డులను పరిశుభ్రంగా ఉంచాలి

పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

కోస్గి, జనవరి 29 : మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ ఆదేశించారు. సోమవారం కోస్గి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్‌తో సమీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువుల ఎఫ్‌టీఎల్ సర్వే

రాజాపూర్, జనవరి 29 : మండంలలోని ప్రతి గ్రామంలో చెరువుల సర్వే చేస్తామని ఇరిగేషన్ డీఈ మురళీధర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని రంగారెడ్డిగూడలో చెరువులో ఇరిగేషన్ అధికారులు ఎఫ్‌టీఎల్ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈలు శశిధర్, శివుడుతోపాటు మరికొంత మంది అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

మూసాపేట, జనవరి 29 : మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని మూసాపేట ఎస్సై శ్రీనివాసులు చెప్పారు. సోమవారం మూసాపేట జాతీయ రహదారిపై ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహనదారులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడిపే వ్యక్తితోపాటు ఎదురుగా వాహనాలు నడిపే వ్యక్తి ప్రాణాలు కూడా ప్రమాదంలో ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శివారెడ్డి, నారాయణ, కురుమయ్య పాల్గొన్నారు.

సారొచ్చేనా ?

- మూడు నెలలుగా ఖాళీగా ఎస్సై పోస్టు

నవాబ్‌పేట, జనవరి 29 : మండలానికి మూడు నెలల నుంచి ఎస్సై లేకపోవడంతో ప్రజలు, బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై సస్పెండ్ కావడంతో అప్పటి నుంచి పోస్టు ఖాళీ ఏర్పడింది. గతంలో పనిచేసిన ఎస్సై మల్కాపూర్‌కు చెందిన ఒక వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ నవంబర్ 3వ తేదీన ఏసీబీకి పట్టుబడి సస్పెండ్ అయ్యారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో సుమారుగా 54 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోనే పెద్ద మండలంగా ఉంది. చాలా మంది పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులు ఇక్కడ ఎస్సై లేక పనులు కావడం లేదనే ఉద్దేశ్యంతో జిల్లా కేంద్రానికి వెళ్లి, సీఐని, డీఎస్పీని సంప్రదించి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. ఎస్సై లేక ఇబ్బందులు పడుతున్నామని పది రోజుల కిందట బంగారంపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు డీజీపీని కలిసి తమ సమస్యను విన్నవించుకున్నాడు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నవాబ్‌పేటకు ఎస్సైని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

మక్తల్ టౌన్, జనవరి 29 : గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు విద్యార్థులు నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని మక్తల్ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో 5, 6, 7, 8వ తరగతులతోపాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో పరిమితమైన సీట్లు ఖాళీ ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు విద్యార్థుల నుంచి ఫిబ్రవరి 16 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఆధార్ కార్డుతోపాటు రెండు పాస్ పోర్ట్ ఫొటోలతో దరఖాస్తులను పాఠశాలలో అందజేయాలన్నారు.

నిందితుడికి జైలు శిక్ష

మాగనూర్ జనవరి 29 : పోక్సో కేసులో నిందితుడికి నారాయణపేట జిల్లా సెషన్ కోర్టు జడ్జి ఎండీ రఫీ 20 ఏండ్ల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.15వేల జరిమానా విధించినట్లు మాగనూ ర్ ఎస్సై మల్లేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మాగనూర్ పోలీస్ స్టేషన్ పరిధి లో 2022 నవంబర్ 23న నేరెడ్ గ్రామానికి చెందిన కర్రె మొల్ల బాలరాజు తొమ్మిదో తరగతి చదువుతున్న తన కూతురును అపహరించుకొని పోయి పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడ్డాని తల్లి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ నిర్వహించి కోర్టులో హాజరుపర్చారు. విచారణ చేసిన జిల్లా సెషన్ జడ్జి నిందితునికి 20 ఏండ్ల జైలు శిక్షతోపాటు రూ.15వేల జరిమానా విధించింది. అదేవిధంగా బాధితురాలికి ప్రభుత్వం రూ.5లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు నిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష పడేలా చేసినందుకు గానూ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన అప్పటి మక్తల్ సీఐ సీతయ్య, అప్పటి ఎస్సై నరేందర్‌తోపాటు ప్రస్తుత సీఐ రాంలాల్, ఎస్సై మల్లేశ్‌లను అభినందించారు.

బాలిక అదృశ్యం

జడ్చర్లటౌన్, జనవరి 29 : మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వరకాలనీలో నివాసముంటున్న ఉప్పరి రేణు(4) అనే బాలిక అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. స్థానిక వెంకటేశ్వరకాలనీలో నివాసముంటున్న రాజు అనే వ్యక్తి తన నాలుగేండ్ల కూతురు, కుమారుడితో కలిసి ఉంటున్నాడు. సోమవారం కూలీ పని నిమిత్తం రాజు తన కూతురు, కుమారుడిని ఇంటి వద్ద వదిలి వెళ్లగా, ఈ క్రమంలో కుమారుడు తన సోదరి ఇంటి వద్దనే వదిలిపెట్టి తన తండ్రి వద్దకు వెళ్లాడు. వెంటనే తండ్రి రాజు ఇంటికొచ్చి చూసేసరికి కూతురు కనిపించకపోవడంతో బాలిక కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. తన కూతురు కనిపించటంలేదంటూ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలిక ఆచూకీకోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు.

ప్రశాంతంగా జేఈఈ పరీక్ష

పాలమూరు, జనవరి 29 : ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశానికి సోమవారం నిర్వహించిన జేఈఈ మెయిన్ పేపర్–1కు జేపీఎన్‌సీఈలో నిర్వహించిన పరీక్షకు 180 మందికి గానూ 179 మంది హాజరుకాగా ఒకరు గైర్హాజరయ్యారు. ఫాతిమా విద్యాలయంలో 136మందికి 136 మంది విద్యార్థులు హాజరైయ్యారు. అదే విధంగా పేపర్–2కు జేపీఎన్‌సీఈలో 180 మందికి 179 మంది హాజరుకాగా ఒకరు గైర్హాజరైయ్యారు. ఈ పరీక్షలు 30, 31, ఫిబ్రవరి 1 వరకు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

సౌత్ ఇండియా సైన్స్‌ఫెయిర్‌లో జడ్చర్ల విద్యార్థిని ఎగ్జిబిట్

జడ్చర్లటౌన్, జనవరి 29 : విజయవాడలో జరుగుతున్న సౌత్ ఇండియా సైన్స్‌ఫెయిర్‌లో జడ్చర్లకు చెందిన విద్యార్థిని సాక్షి తన ఎగ్జిబిట్‌ను ప్రదర్శించింది. జడ్చర్లలోని శ్లోకా స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న సాక్షి పర్యావరణపరిరక్షణపై తయారు చేసిన టెక్నో సస్టనబుల్, లైఫ్ ఎగ్జిబిట్‌ను ప్రదర్శించినట్లు ప్రిన్సిపాల్ ప్రతిభ తెలిపారు. సౌత్‌ఇండియా సైన్స్‌ఫెయిర్‌లో శ్లోకాస్కూల్ పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రావతతోపాటు విద్యార్థిని సాక్షి తయారు చేసిన ప్రాజెక్టును ప్రదర్శించటంపై ఉపాధ్యాయులు అభినందించారు.

తాత్కాలిక ఆధార్ కేంద్రం ప్రారంభం

మరికల్, జనవరి 29 : మరికల్ మండల కేంద్రంలోని రైతు బజార్‌లో సోమవారం తాత్కాలిక ఆధార్ కేంద్రాన్ని ఆర్ఐ శ్రీశైలం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, నాయకులు కృష్ణయ్య, రాజేశ్, వీరన్న, హరీశ్‌కుమార్, వేణుగోపాల్, రమేశ్, గోవర్ధన్, శ్రీనివాసులు, భీమ్‌రాజ్, పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 29: నాణ్యమైన పోలీసు వ్యవస్థతో జిల్లా ప్రజలకు సేవలు చెరువవ్వాలని ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఊట్కూర్, జనవరి 29 : పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలకు సమీస్తున్నందున విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరుకావాలని, ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల హాజరుశాతం పెంచి ఉత్తమ ఫలితాల సాధనకు 45 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు.

చిరు వ్యాపారస్తులకు అండ

బాలానగర్, జనవరి 29 : మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఉన్న చిరు వ్యాపారులకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని వైస్‌ఎంపీపీ వెంకటాచారి అన్నారు. సోమవారం పెద్దాయపల్లి గ్రామ శివారులో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి చిరు వ్యాపారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంతో వారికి ఎలాంటి సంబంధం లేదన్నారు. బ్రిడ్జి వేసేటప్పుడు ఆలోచించేది పోయి ఇప్పుడే జీఎంఆర్, పోలీస్ సిబ్బంది చిరు వ్యాపారులు స్థలాలను ఖాళీ చేయాలని ఆదేశించడం సరైంది కాదన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, రవికుమార్, గణేశ్‌గౌడ్, చక్రం, అప్సర్‌ఖాన్ ఉన్నారు.

దళితబంధును అమలు చేయాలి

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 29 : కేసీఆర్ సర్కారు ఎంపిక చేసిన దళితబంధు లబ్ధిదారులకు దళితబంధులు నిధులు వెంటనే అందించాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి నర్సింహాయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి నర్సింహయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం ఎంపిక చేసిన దళిత బంధు లబ్ధిదారుకుల నిధులు అందించాలని, లేనిచో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కర్ణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, శివకుమార్, వెంకటేశ్, శ్యాంసుందర్, బాలకృష్ణ, నరేశ్, తిరుపతయ్య, శ్రీధర్, సాయి పాల్గొన్నారు.

పాలకమండలి రాజీనామా

మూసాపేట(అడ్డాకుల), జనవరి 29 : కందూరు రామలింగేశ్వరస్వామి దేవాలయ పాలకమండలి సభ్యులు సోమవారం రాజీనామా చేశారు. పాలకమండలి చైర్మన్ రమేశ్‌గౌడ్‌తో పాటు, సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, చంద్రమౌళి యాదవ్, నక్కరమేశ్, భువనేశ్వరిశ్రీశైలం, కొత్తలక్ష్మయ్య, రామకృష్ణ తమ రాజీనామా పత్రాన్ని ఆలయంలోనే సీనియర్ అకౌంటెంట్ అనంతశర్మకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఆలయ అకౌంట్‌లో మొత్తం రూ. 25,21,206లు నిల్వ ఉన్నట్లు తెలిపారు.

31న సాఫ్ట్‌బాల్ జిల్లా జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 29 : మెదక్ జిల్లాలో ఫిబ్రవరి 3,4వ తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నీలో జిల్లా బాల,బాలికల జట్ల ఎంపికలను 31న స్థానిక క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు కోచ్ సాధిక్‌అలీ సోమవారం ప్రకటనలో తెలిపారు. 01-01-2006 తరువాత పుట్టిన వారు పోటీలకు అర్హులని పేర్కొన్నారు. 31వ తేదీన ఉదయం 10 గంటల వరకు బాలబాలికలు రిపోర్టు చేయాలని సూచించారు. వివరాలకు 8897378248 నెంబర్‌ను సంప్రందించాలని కోరారు.

విద్యార్థుల ప్రమాణ స్థాయిని పెంచాలి

భూత్పూర్, జనవరి 29 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నాణ్యతా ప్రమాణాలను పెంచాలని మండల నోడలాఫీసర్ సంగీత కోరారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన ఎఫ్‌ఎల్‌ఎన్ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 1–5 వ తరగతి వరకు ఎఫ్‌ఎల్‌ఎన్, 6–9వ తరగతి వరకు ఉన్నతి, కేవలం 10వ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమం పేరుతో పరీక్షలను నిర్వహించి విద్యార్థుల గ్రేడ్‌ను రూపొందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, క్లస్టర్ హెచ్ ఎం అనందమ్మ, జీహెచ్‌ఎంలు లక్ష్మీనారాయణ, రాణిమాలినిదేవి, ఠాగూర్ ఉన్నారు.

ఎరువు దుకాణాల పరిశీలన

భూత్పూర్, జనవరి 29 : మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఏడీఏ యశ్వంత్‌రావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక సింగిల్‌విండోపాటు ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మురళీధర్ పాల్గొన్నారు.